1999 తానా-స్వాతి నవలల పోటీలో

లక్షరూపాయల బహుమతి పొందిన నవల

# తపన

## కాశీభట్ల వేణుగోపాల్



కాశీభట్ల వేణుగోపాల్

# తపన

**TAPANA** *(Novel)*
by KASIBHATLA VENUGOPAL

*Winner of the Rs. 1,00,000 Prize for the Best Telugu Novel*
*in the TANA Telugu Noverl Contest*
*Conducted by the*
*12th North America Telugu Conference*
*July 3-5, 1999, Cincinnati, USA*
*in Collaboration with Swati*

First Edition : 27th November 1999
Second Edition : 15th September , 2003
Third Edition : May 2013

© Author

*Published by :*
**AKSHARAM PRACHURANALU**
87I1345-10, Nandyal Checkpost
Kurnool - 2
Cell : 95500 79473

*For Online Purchases & e Book*

Kinige www.kinige.com

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

₹ : **100**

# ఆగండి! ఒక్క క్షణం

మనో ముకురాన్ని ఆత్మ మధ్యలో నిలిపి మూడు వందల అరవై డిగ్రీలలో తిప్పుతూ.... అందులో ప్రతిబింబించే ఈ ప్రపంచపు తునకల్ని తునకలు తునకలుగానే బుద్ధి తనలో పదిలపర్చుకుంటుంది.

ఆ శకలాలు ఒకదాని మీద యింకోటిగా ప్రతీది పారదర్శకమై పరుచుకు పోతాయి. దొంతర్లు దొంతర్లుగా.... చాలా ఎత్తుగా.... మళ్ళీ చాలా లోతుగా... ఒక్కో జ్ఞాపకం ఒక్కో పేజీయై బ్రతుకు పుస్తకం.. విస్తరిస్తుంది.

ఈ record cipher

defy

Metaphor

Euphemistic

phrase

Main stage....

living fossil

Exercise

– రచయిత

# తపన

బస్సు బయల్దేరింది సిటీలిమిట్స్ దాటి, చీకట్లన్నీలుస్తూ, కనిపించని నల్లటి తారోడ్డుని మింగేస్తూ....

కిటికీ పక్క సీటు...

మంచుగాలి... చల్లటి మంచుగాలి. తనకనిపించని పొదుగాటి వేళ్ళతో నా వెంట్రుకల్ని వెనక్కి దువ్వుతూ, నా మొహాన్ని నిమురుతూ...

కళ్ళు అప్రయత్నంగా మూసుకున్నా...

యెంతహాయి.... మనసెక్కడెక్కడికో...చీకటిని చీల్చుకుంటూ వెన్నెల ... కిటికీలోంచి మంచుగాల్ని కావలించుకుని, తెలీని రుచిగా నా పెదవుల్ని తాకుతూ, నన్ను కవ్విస్తూ, గుబురుగడ్డం కప్పేసిన నా మొహాన్ని నిమురుతూ... ఎక్కడ్దీ గాలి.....?

యెప్పుడు పుట్టిందీ గాలి...!?

గాలి పురాతనత్వాన్ని ప్రశ్నించే హక్కు నాకుందా?

యేమో....?

అతి పురాతనమైన నేను... నాకు నా పురాతనత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదా!?

వుంది! వుంది!!

కాలం పొరలు కప్పేసిన 'ఆ' కాలంలోకి వెళ్ళే దారి నాక్తెల్సు. నేనెళ్ళగల్ను 'ఆ' కాలంలోకి. నన్నడ్డగించే హక్కు... అవునవును... హక్కెవరికుంది?

కొన్ని వందల వేల సంవత్సరాల క్రితం అప్పుడెప్పుడో ఓ యుగావిర్భావాన చరిత్ర కారులిదమిత్థమని నిర్ధేశించలేని 'ఆ' కాలంలోకి... బహుశా యింకో యుగాంతం కావచ్చది....

యాంత్రపోయిడేప్స్... ట్రోపికల్జోన్స్‌లో జీవించిన కాలం లోకి...

యెక్కడది....?

కూలంకషమ్మింగేసినట్లాంటిస్దీవిలోనా?

డార్విన్మామట్లాడిందంతా నిజమేనా!!!

ఏంగిల్సెంగిల్మాటల్మాట్లాడాడా?!

యేమో...!?

వొంటినిండా బొచ్చూ.... పొడుచుకొచ్చిన్చెవులూ... అప్పుడలాగేనా...? నా తాత ముత్తాతల్తాత ముత్తాతల్త్రాతలలాగే వుండేవా...?!

ఛీః... తలేంటిలా?

యాంత్రపోలజీ... యాంత్రపోజెనిసిస్...!

కాదంబరిస్కదలిస్తే....? అంతాయింతే...! నీలాంబరి.. కాదంబరిలా...

యేమిటిది....?!

వొక్క కుదుపు..

బస్సాగిందేం?

ఈ ఆలోచన్లేమిలా....? నీలాంబర్ని. కాదంబర్ని చేసి చూపిస్తున్నాయేం? నేన్తాగిన స్కాచ్చేస్తోందా.. ఆ పని?

కాదంబరి... నీలాంబరి....!

నీలాంబరి.. డాక్టర్నీలాంబరి.. యెమ్మేపిహెచ్డి... నీలాంబరి. కాదంబరి కావడమేమిటి....!?

కాదంబరి...!

కావ్యమా....?

ఆడుకోయిలా...?

గొరువంకా...?

స్కాచా....?

సరస్వతా...?

యెందు... యెందుకలా? నీలాంబరి కాదంబరైందీ....?

నీలాంబర్లో మత్తున్చూస్తున్న నాకు.....

నీలాంబర్లో చదువున్చూస్తున్న నాకు....

నీలాంబర్లో పాటన్చూస్తున్న నాకు....

నీలాంబరి కాదంబరిలా కన్పడ్డంలో వింతలేదు. యిప్పట్నించీ నీలాంబర్ని ... కన్పడంగానే ‘కాదంబరీ... అన్పిలిస్తే...?

పచ్చటి 'ఆ' మొఖం... పుచ్చపువ్వులాంటి మొహం... మందారమై, మంజిష్ఠమై... యెట్లాగుంటుందో...! హైమావతి మొహం కంటే అందంగా వుంటుందా...?

బస్సాగిందెందుకో....!

బస్సునిండా ..... వీళ్ళు... వీళ్ళంతా... మనుష్యులేనా...? యెంత దీర్ఘాలోచన...!

అప్పుడెప్పుడో పశువు మనిషై ఆలోచనావిర్భవించినప్పుడు... అరణ్యాల్లో పాశవికత మరణరోదనల్లో ఆ రోదనా వీధుల్లోంచి.... తప్పటడుల్వేసుకుంటూ... నే... నేను... నాగరికతలనబడే చరిత్రల్లోకి....

చిత్రవిచిత్ర చిత్రమై, ప్రకృతి కుంచె విదిల్చిన రంగుల్నుంచీ, యెన్నో యెన్నెన్నో హంగుల్తొడుక్కొని... మనిషిననుకొని... అనుకునేనా...?! అని ...

మళ్ళీ... మళ్ళీ.. నాలోచనల, ఆలోచనల హల్లీసకం ఆవృతమై, నర్తించే వేళల్లో....

స్వరాలు... రావాలు...

ద్వారాలు.. జీవాలు...

మెట్టులై....!

ఒక్కో అడుగూ కనికట్టులై...!!

చపలచిత్తం

విఫలయత్నం

జపించి.. స్మరించి...

ఓ సమాధిలో....

త...ప...నై... ఓపలేని తామసకామమై...!

తపన......!

"ఏక్‌సాదా ఖిమామ్ పాన్దో భై......!!

"యిక్యా క్యార్మినా ర్దో"

"నీయ్యాలిం... లత్కోర్నాకొడకా...! కండ్లల్ల యేం బెట్టింద్రా...? నజరాన్తలే...?!"కాల్దొక్తవ్!

"సుల్తాన్..! టైర్లల్ల హవా చెక్సె."

"ప్లే ట్వోరీ న్నా....

“నా కాళ్లెట్టావాల”

“కూర్మల ఉచ్చుల్పోసిందు నా కొడుకు...

“యేవండి...! యెల్లాగండీ.. అబ్బఁ....... ఛీఁ.....! సిగ్గేస్తుందండీ యెలా వెళ్ళనూ......!?

స్త్రైణాన్ని కప్పుకున్న నాగరికతాడతనమై......

“వెళ్ళవే అలా....... సుబ్బులూ.....! వదిన్ని పిల్చుకునలా వెళ్ళవే...... ఆ తుప్పుల్లోకి...”

....మగతనం....... చేతగాన్ది......!

ఆ రోడ్డు పక్క హైవే... అన్నీ ప్రైవేటాలోచన్లే.....!

మనసు నలిగీ నలిగీ.......యే అగ్నిలో తపించి... తపించీ...! తామసాన... తపనై, తాప మానసమై పగలూ రాత్రి లాంటి పుట్టుకా మరణాల మధ్య తపన.......!

బస్సు నా రోడ్డు పక్క పాకలాంటి.... పాకేయైన హోటల్లాంటి హోటల్ముందు.. అన్నీ అందుబాట్లో వున్న ఆ.... ఆలోచనాకాశం లాంటి చూరు ముందు, బస్సాపిన డ్రైవర్ని చూస్తూ..... తపిస్తున్న తామసమానస హీనపాశవికతై...... నేను.

బస్సు దాదాపు విదిల్చేసిన విత్తనాల సంచీలాగ.... ‘షో’ అయిపోయిన్సినిమాహాల్లా... హోటల్లో యెవరో భోంచేసి వదిలేసిన్విస్తర్లా... అక్కడక్కడో మెతుకు లాగా... సీట్లకు హత్తుకున్న ప్రయాణీకులు!

నేనూ దిగి... వెచ్చగా.... కమ్మగా ఓ సిగిరెట్ వెలిగించు క్కాలిస్తే... గుండెల్నిండా కమ్మటి పొగై...! దిగుల్నధిగమించే సెగయై...పొగ!!

మడత మడతగా వికసించి... నేను.. నిటారుగా, వికసించి... విడివడి... పారిపోయే దీపకిరణాల్లోకి..... నేనూ కాందిశీకుడ్నే అంటూ......!

ఆ....... అప్రాంత చేతనా నిశ్చేతనత్వంలోకి.....!

మనుషుల్లోకి..... నాగరికతల్లోకి...... నా ఆలోచనాఝురి ఘనీభవించి, గడ్డకట్టి... నేనో మంచుముద్దనై... ధృవప్రాంత సముద్రాన తేలియాడే మంచుపర్వతాన్నై....

నా సామాజిక వ్యక్త వ్యక్తిత్వం... ఓ చిన్ని శిఖర శకలమై... ఆ వ్యక్త శకలాన్ని చూసి... వీడి వ్యక్తిత్వమింత.. యింతే! అనుకునే సమాజంలోకి...

తేలియాడుతూ.....

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1801**

* * *

Read other books by Kasibhatla Venugopal @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kasibhatla+Venugopal&id=369**